News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :325 | ఖమ్మం | బుధవారం జనవరి 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణ హైకోర్టు సీజే బదిలీకి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫారసు



- బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఢిల్లీకి
- తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరాధే బొంబాయికి బదిలీ
- సిఫార్సు చేసిన సుప్రీం కోర్టు కొలీజియం

వివరాలు 2లో..






# నాంపల్లిలో ఉద్రిక్తత

## గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యత్నం

- ఫ్లెక్సీలు చించేసిన కార్యకర్తలు
- లాఠీచార్జి చేసిన పోలీసులు.. పలువురి అరెస్ట్
- ప్రియాంకపై బీజేపీ నేత అనుచిత వ్యాఖ్యల ఎఫెక్ట్
- ఇవాళ ఉదయం బీజేపీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ ఆందోళన
- ఇరుపార్టీల కార్యకర్తల పరస్పర దాడులు : ఒకరికి గాయాలు

హైదరాబాద్: నాంపల్లిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ సీనియర్ నేత రమేశ్ బిదూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు గొడవకు కారణమయ్యాయి. ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న బీజేపీ కార్యకర్తలు ఎదురు దాడి చేశారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ ఆఫీసుపైకి రాళ్లు విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

వివరాలు 2లో..

## పుస్తకాల బరువు తగ్గించండి... నాణ్యత పెంచండి!



- స్కూలు, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి లోకేశ్ సమీక్ష
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలపై చర్చ
- ఉన్నత విద్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా మార్పులు
- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు కసరత్తు

పాఠశాల విద్య స్థాయిలో బాలలకు పుస్తకాల భారం తగ్గించి నాణ్యత పెంచేలా నూతన పాఠ్య ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో..

## కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే చేస్కోనియ్యండి..



ఫార్ములా ఈ రేసు కేసులో.. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటీషన్ ను హైకోర్టు కొట్టివేయటం.. విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంపై బీఆర్ఎస్ పార్టీ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై.. ఫుల్ బెంచ్ కు వెళ్లాలా లేక సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనేది మా లాయర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారాయన.

వివరాలు 2లో..



## మేం తల్చుకుంటే మీరు రోడ్లపై తిరగరు..

- బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన కిషన్ రెడ్డి, రాజాసింగ్
- బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరిక
- పోలీసులను వెంట తీసుకొచ్చి మరీ రాళ్లు విసిరారని ఆగ్రహం

## గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం



- గ్రీన్ ఎనర్జీ రంగంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- మంత్రి లోకేశ్ సమక్షంలో స్వనీతి, ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ
- పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో స్వనీతి ఇనిషియేటివ్ సంస్థకు గొప్ప అనుభవం

వివరాలు 2లో..

## టిబెట్‌లో మృత్యుఘోష

- 6.8 తీవ్రతతో భారీ భూకంపం
- 126 మంది మృతి ●188 మందికి గాయాలు
- ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, బిహార్, నేపాల్‌లోనూ ప్రకంపనలు



టిబెట్‌లోని షీగాజే(షీగాస్టే) డింగ్రి కౌంటీలో మంగళవారం ఉదయం 9.05 గంటలకు భారీ భూకంపం సంభవించింది. దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైంది. ఈ ప్రభావంతో 126 మంది పౌరులు మరణించారు. మరో 188 మంది గాయపడ్డారు. భూకంపం అనంతరం తలెత్తిన తీవ్ర ప్రకంపనలు ఇళ్లను కుదిపేశాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి పొరుగు దేశం నేపాల్‌ల్లోకి పరుగులు తీశారు.

వివరాలు 2లో..

# కేటీఆర్ అరెస్టుకు లైన్ క్లియర్!


### క్వాష్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు.. హాట్ టాపిక్‌గా మారిన ఫార్ములా ఈ కేసు

- ఫార్ములా ఈ కేసులో అరెస్టుపై స్టే ఎత్తివేత
- విచారణకు రావాలని ఏసీబీ నోటీసులు
- అదే రోజు అరెస్టు చేస్తారంటూ ఊహాగానాలు
- హాట్ టాపిక్ గా మారిన ఫార్ములా ఈ కేసు




వివరాలు 2లో..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు




- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- బుద్ధ భవన్‌లోని బీ-బ్లాక్‌లో త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ఇప్పటికే హైడ్రాకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ గెజిట్

వివరాలు 2లో..

## ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర



దక్షిణ కుంభమేళగా ప్రసిద్ధ గాంచిన మేడారం మినీ జాతర తేదీలు ఖారారు అయ్యాయి. 2025, ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకూ మేడారం మినీ జాతర జరగనుంది. మేడారం మినీ జాతర ఏర్పాట్లపై మంత్రి సీతక్క

వివరాలు 2లో..

## మీకు ఆ ఉద్దేశం ఉంది కాబట్టే నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు నిలిపేశారు



- ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.3 వేల కోట్లు ఆపేశారన్న జగన్
- ఒక ప్లాన్ ప్రకారం ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- చంద్రబాబు గారూ ఆరోగ్య శ్రీపై మీకు ఎందుకింత కక్ష అంటూ ఆగ్రహం

వివరాలు 2లో..

### ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది
## నిరాధార ఆరోపణ

- ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని రాజకీయ పార్టీల ఆరోపణలు
- మీడియా ముందుకువచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్
- ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..




## నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

- భారత న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉందన్న కేటీఆర్
- కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట హాజరయ్యానన్న కేటీఆర్
- హైకోర్టు అనుమతిస్తే న్యాయవాదులతో కలిసి విచారణకు హాజరవుతానన్న కేటీఆర్



ఫార్ములా ఈ-కార్ రేసులో తాను తప్పు చేయలేదని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని... భారత న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసంలో ఆయన మాట్లాడుతూ... తనపై పెట్టిన కేసు కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట

వివరాలు 2లో..

# నాంపల్లిలో ఉద్రిక్తత .. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

బీజేపీ శ్రేణులు కర్రలతో కాంగ్రెస్ కార్యకర్తల వెంటపడ్డారు. ఈ ఘటనలో ఓ బీజేపీ కార్యకర్త తలకు గాయమైంది. పోలీసులు భారీగా మోహరించి ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. తమ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్ ముట్టడికి యత్నించారు. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేవైఎం కార్యకర్తలకు మధ్య వాగ్వాదం జరిగింది. పరిసరాల్లో కట్టిన ఫ్లెక్సీలను చించి నిరసన తెలిపారు. అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు.

**రమేశ్ బిధూరి ఏమన్నారంటే..?**

ఈ వివాదానికి ఢిల్లీ బీజేపీ సీనియర్ ఢిల్లీ బీజేపీ సీనియర్ నేత రమేష్ బిదూరి వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషిపై బీజేపీ తరపున బిదూరి పోటీ చేస్తున్నారు. ఇటీవల ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక గాంధీపై మాట తూలారు. తాను ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే కల్కాజీ నియోజకవర్గంలోని రోడ్లను ప్రియాంక బుగ్గల్లా నున్నగా తయారు చేస్తానంటూ కామెంట్ చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు.

**మేం తల్చుకుంటే మీరు రోడ్లపై తిరగరు..కాంగ్రెస్ కు కిషన్ రెడ్డి వార్నింగ్..**

బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నామన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ కార్యక ర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు కిషన్ రెడ్డి.

పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీసు పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి.. మా కార్యకర్తలను గాయపరిచిన విషయం ముఖ్యమంత్రికి తెలియకుండా జరగదు. ఖబడ్దార్, సహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే.. దేశంలో కాంగ్రె స్ కు ఉన్న కొద్దిపాటి లీడర్లు కూడా రోడ్లపై తిరగలేని పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు కిషన్ రెడ్డి.

# కేటీఆర్ అరెస్టుకు లైన్ క్లియర్!

హైదరాబాద్: ఫార్ములా ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ అరెస్టుకు లైన్ క్లియర్ అయ్యింది. ఫార్ములా ఈ వ్యవహారంలో రూ. 55 కోట్లను అక్రమంగా విదేశీ సంస్థలకు బదలాయించారని పేర్కొంటూ హెచ్ఎండీఏ కమిషనర్ దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా అప్పటి హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను, అదేవిధంగా హెచ్ఎండీఏ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ చేర్చింది. తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కోరుతూ మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. నేడు తీర్పు వెలువరించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. ఫిర్యాదు దారు దానకిశోర్ తరపున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. మున్సిపల్ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారని, రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల ఫైల్ పై అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదిస్తూ సంతకం చేశారన్నారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు.

ముగ్గురి వాదనలూ విన్న న్యాయస్థానం తాము తదుపరి తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్ ను అరెస్టు చేయొద్దని సూచించి తీర్పు రిజర్వులో పెట్టింది. అదే సమయంలో విచారణకు సహకరించాలని పేర్కొంటూ కేటీఆర్ కు సూచించింది. ఈ అంశంపై ఇవాళ హైకోర్టు తీర్పు వెల్లడించింది. ఏసీబీ వాదనలో ఏకీభవిస్తూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను కొట్టేసింది. కేటీఆర్ ను అరెస్టు చేయొద్దంటూ ఇచ్చిన స్టేను కూడా ఎత్తేసింది. దీంతో ఆయన అరెస్టుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ తీర్పుపై కేటీఆర్ డివిజన్ బెంచ్ కు వెళ్తారా..? సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారా..? అన్న చర్చ మొదలైంది.

ఎల్లుండి ఏసీబీ విచారణఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ నిన్న ఏసీబీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఏసీబీ ఆఫీసు వరకు వెళ్లిన ఆయన తన లాయర్ ను అనుమతించకపోవడంతో అధికారులతో వాగ్వాదానికి దిగి తిరిగి వెళ్లిపోయారు. దీంతో ఏసీబీ ఈ నెల 9న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. దీంతో ఆయన తప్పకుండా విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే విచారణకు హాజరవుతారా..? సింగిల్ జడ్జి బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ లో అప్పీల్ చేస్తారా..? లేదా సుప్రీం కోర్టుకు వెళ్తారా..? అన్నచర్చ మొదలైంది. ఈ నెల 9న విచారణకు పిలిచిన ఏసీబీ అక్కడే అరెస్టు చేసే అవకాశమూ లేకపోలేదని అంటున్నారు. ఆయనపై పెట్టిన సెక్షన్ల ప్రకారం అరెస్టు కే అవకాశం ఎక్కువని న్యాయనిపుణులు చెబుతున్నారు.

# గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

రాష్ట్రంలో గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కీలక ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ మేరకు ఎంఓయూ కుదిరింది. ప్రముఖ సామాజిక సంస్థ అయిన స్వనీతి ఇనిషియేటివ్ రాష్ట్రంలో పౌరసేవలను మెరుగుపరిచి, అట్టడుగువర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పన చేస్తుంది. పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో అనుభవం కలిగిన స్వనీతి ఇనియేటివ్ సంస్థ సమాజంలో వెనుకబాటుకు గురైన వారి జీవితాల్లో మార్పు కోసం కృషిచేస్తోంది. స్కిల్లింగ్‌కు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది.

కీలకమైన రంగాలు, పరిశ్రమలను గుర్తించి, స్థిరమైన జాబ్ మార్కెట్‌ను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది.

ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్, అసోసియేట్ తేజ సరియం, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేశ్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ వచ్చే 4 నెలల్లో పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి నైపుణ్యాభివృద్ధి వ్యూహం ముసాయిదాను రూపొందించి, వ్యూహం అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తుంది. ఇందుకోసం రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ కోసం స్కిల్ ల్యాండ్ స్కేప్ అసెస్ మెంట్ చేస్తుంది. కీలకమైన వాటాదారులతో (పరిశ్రమ, పరిశ్రమ సంఘాలు, క్లస్టర్ సంఘాలు, శిక్షణా సంస్థలు – ఐటీఐలు, వీటీసీ, నైపుణ్య విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు మొదలైనవి) సంప్రదింపులు జరిపి నివేదిక రూపొందిస్తుంది.

జర్మనీ, అమెరికా బృందాలు, సెక్టార్ నిపుణులు, గ్రీన్ ఎనర్జీ రంగ నిపుణుల ఆలోచనలను పంచుకునేందుకు కీలకమైన భాగస్వాములతో వర్క్‌షాప్‌లు కండక్ట్ చేస్తుంది. కీలక వాటాదారుల భాగస్వామ్యంతో వ్యూహాన్ని ఖరారు చేస్తుంది. ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ... తమ ప్రధాన కార్యాలయం నుంచి పని చేసే స్వనీతి బృందానికి ప్రత్యేకంగా నైపుణ్య గణన, ఇన్ సైట్ ఇన్ఫర్మేషన్, గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధికి సంబంధించిన ఇతర సమాచారం అందిస్తుంది.

టెక్నికల్ కన్సల్టెంట్లు ఏపీఎస్ఎస్‌డీసీ తాడేపల్లి కార్యాలయంలో పనిచేయడానికి అవసరమైన స్థలాన్ని అందిస్తుంది. అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లోని గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన ప్రభుత్వ శాఖల విశ్లేషణలు, వారితో సంప్రదింపుల కోసం సంబంధిత ప్రభుత్వ శాఖల యాక్సెస్ ఇచ్చి, సంబంధిత సమాచారాన్ని అందిస్తుంది.

# పుస్తకాల బరువు తగ్గించండి... నాణ్యత పెంచండి!

- మొదటి పేజి తరువాయి

2025–26 విద్యాసంవత్సరంలో కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక సమూల ప్రక్షాళనపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖాధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో 4 గంటలకు పైగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా సంస్కరణలు చేపట్టాలని అన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ లో జీవో నెం. 117కు ప్రత్యామ్నాయం విషయంలో ఎమ్మెల్యేలు, స్కూలు మేనేజ్ మెంట్ కమిటీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్లేస్కూలు పాలసీపై కూడా సమావేశంలో చర్చసాగింది. పాఠ్యాంశాల్లో నైతికవిలువల అంశాలను ప్రవేశపెట్టడంతోపాటు సెమిస్టర్ వైజ్ గా వేర్వేరు టెక్ట్స్ బుక్స్ కాకుండా ఒకే పుస్తకాలు రెండుసెమిస్టర్ల పాఠ్యాంశాలు ఉండేలా రూపొందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. దీనివల్ల పాఠశాల విద్యార్థులకు పుస్తకాల భారం తగ్గించవచ్చని సూచించారు. ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా డిఎస్సీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో విధివిధానాలపై సమావేశంలో చర్చించారు.

**క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా ఫ్రేమ్ వర్క్**

యూనివర్సిటీల్లో క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ లక్ష్యంగా క్రెడిట్ ఫ్రేమ్ వర్క్, ఇంటర్న్ షిప్ లు ఉండాలని చెప్పారు. యూనివర్సిటీల వీసీల నియామకంలో అకడమిక్ ఎచీవ్ మెంట్స్, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఇంటర్నేషనల్ కొలాబరేషన్ స్ట్రాటజీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నేతృత్వంలో ఏర్పాటయ్యే అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుల ఎంపికలో విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్టేక్ హోల్డర్లు, పాలసీ ఎక్స్ పర్ట్స్, రీసెర్చి నిపుణులకు స్థానం కల్పించాలన్నారు. వీసీలు, అడ్వయిజరీ కౌన్సిల్ నియామకాలను మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

కరిక్యులమ్ రీస్ట్రక్చర్ సమయంలో సమర్థ్ ప్లాట్ ఫాం సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. వర్సిటీల్లో హాస్టళ్ల పనితీరును మెరుగుపర్చేందుకు వెబ్ బేస్డ్ మెనూ, సజెషన్ బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. యూనివర్సిటీల్లో ప్రస్తుతం 36 శాతంగా ఉన్న గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియను 50 శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని, చెలెనింగ్ స్కాలర్ షిప్ ల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులను ఎంపికచేయాలని అన్నారు.

**మ్యాథ్స్ లో ఒకే పేపర్... బాటనీ, జువాలజీ కలిపి ఒకే పేపర్**

ఇంటర్మీడియట్ లో అకడమిక్ రోడ్ మ్యాప్, రివైజ్డ్ సిలబస్ %–% టెక్ట్స్ బుక్స్, అకడమిక్ క్యాలండర్ రూపకల్పన న్యూ సబ్జెక్ట్ కాంబినేషన్, మార్కింగ్ ప్యాట్రన్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యలో గత పదేళ్లుగా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదన్నారు. మ్యాథ్స్ లో ఒకే పేపర్, బాటనీ, జువాలజీలు కలిపి ఒకే పేపర్ ఉండేలా మార్పులు చేయడంపై చర్చ సాగింది. అదేవిధంగా సీబీఎస్ఈలో మాదిరి ఇంటర్నల్ మార్కుల విధానం అమలుపై చర్చించారు. అదేవిధంగా ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ ను జనవరికల్లా పూర్తిచేసేలా క్యాలండర్ రూపొందించాలన్నారు. సంస్కరణలు తెచ్చేటప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేసి విద్యారంగ నిపుణులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.

# మీకు ఆ ఉద్దేశం ఉంది కాబట్టే నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు నిలిపేశారు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు గారూ ఆరోగ్య శ్రీపై మీకు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఒక ప్లాన్ ప్రకారం ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. మీకు ఆ ఉద్దేశం ఉంది కాబట్టే ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ.3 కోట్లను బకాయి పెట్టారని ఆరోపించారు. "ఆసుపత్రులకు వెళితే ఆరోగ్య శ్రీ లేదనే మాట వినిపిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ఎనిమిది నెలల కాలంలో ప్రజలు అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకోవాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది? ప్రజల ఆస్తిగా వైసీపీ సృష్టించిన 17 వైద్య కళాశాలలను స్కాం చేస్తూ మీ వాళ్లకు అమ్మేస్తున్నట్టే, ఇప్పుడు ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ ఆరోగ్య శ్రీ సేవలను కూడా ప్రైవేటుకు అప్పగించడం నిజం కాదంటారా? ప్రైవేటు బీమా కంపెనీల షరతులతో పాలసీదారులు పడే అవస్తలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి కదా చంద్రబాబు గారూ... మరి ఆరోగ్య శ్రీని కూడా వారికి అప్పగిస్తే వారి షరతులతో ప్రజలు ఇబ్బంది పడరా? లాభార్జనే వారి ముఖ్యోద్దేశం అయినప్పుడు ప్రజాప్రయోజనాలు ఎంతవరకు సాధ్యం? మీరు నాలుగు సార్లు సీఎం అయ్యానని గొప్పలు చెప్పుకుంటారు. కాని, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలని మీరు ఎప్పుడైనా అనుకున్నారా? ఏరోజైనా కనీసం ఆ ప్రయత్నం చేశారా? పోనీ దివంగత మహానేత వైయస్సార్ గారు దేశంలో తొలిసారిగా ఆరోగ్యశ్రీ రూపంలో ఒక గొప్ప పథకాన్ని తీసుకు వస్తే దాన్ని బలోపేతం చేసేలా మీరు ఒక్కపనైనా చేశారా?

వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఉచితంగా చికిత్స అందుకునే ప్రొసీజర్ల సంఖ్యను 1,000 నుంచి 3,257కి పెంచాం. మేనిఫెస్టోలో వాగ్దానం చేసినట్టుగా సంవత్సరాదాయం రూ.5 లక్షల లోపు ఉన్నవారికి కూడా వర్తింపచేసి మధ్యతరగతివారికీ మేలు చేశాం. రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యాన్ని అందిస్తూ పేదవాడికి మంచి చేశాం. ఐదేళ్ల కాలంలో 45.1 లక్షల మందికి రూ.13,421 కోట్లు ఖర్చుచేసి ఉచితంగా వైద్యాన్ని అందించాం.

చికిత్స తర్వాత కోలుకునేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా, చికిత్స అనంతరం విశ్రాంతి సమయంలో పేషెంటుకు తోడుగా నిలుస్తూ ఆరోగ్య ఆసరా పథకాన్ని తెచ్చి, దానికింద మరో రూ.1,465 కోట్లు అందించి రూ. 24.59 లక్షల మందికి ఆరోగ్య ఆసరాగా నిలిచాం. మరి ప్రైవేటు కంపెనీలు ఆ పని చేయగలవా? మీరు చేయించగలరా? తీరా మీరు అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ హామీలను ఎలాగూ ఎగ్గొడుతున్నారు. మేం ఇచ్చిన పథకాలనూ రద్దుచేస్తున్నారు. ఇప్పుడు కోటిన్నర కుటుంబాల ఆరోగ్యానికి ష్యూరిటీ ఎవరిస్తారు? ప్రజలకు నష్టంచేసే మీ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.

# నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

- మొదటి పేజి తరువాయి

విచారణకు హాజరయ్యానన్నారు.

తనపై పెట్టింది అక్రమ కేసు అని, రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. అవినీతిపరులకు ఇతరులు ఏం చేసినా అవినీతిగానే కనిపిస్తుందన్నారు. ఫార్ములా ఈ–కార్ రేసు వ్యవహారంలో పైసా అవినీతి జరగలేదన్నారు. తెలంగాణ ఇమేజ్‌ను పెంచేందుకే పార్ములా ఈ–రేస్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తనపై కేసు పెట్టారని ఆరోపించారు.తన లాయర్‌తో కలిసి విచారణకు హాజరవుతానంటే వద్దని చెబుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు అనుమతిస్తే తమ న్యాయవాదులతో కలిసి ఏసీబీ విచారణకు హాజరవుతానన్నారు. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామన్నారు. దుర్మార్గుల నుంచి చట్టపరంగా రక్షణ కోరుతున్నానన్నారు. ఏసీబీ అధికారులు తన హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు.

తమ పార్టీకి చెందిన పట్నం నరేందర్ రెడ్డి విచారణలో ఇవ్వని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారని, తన న్యాయవాది రాకుంటే తన విషయంలోనూ అలాగే చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే న్యాయవాదుల సమక్షంలో విచారణ కోరామన్నారు. చివరకు న్యాయం గెలుస్తుందని వ్యాఖ్యానించారు.మంత్రి పొంగులేటి తనపై విమర్శలు చేయడాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... కేటీఆర్ స్పందించారు. పాపం ఆయనకు కొత్తగా మంత్రి పదవి రావడంతో ఆ ఉత్సాహంతో ఆగడం లేదని ఎద్దేవా చేశారు. ఎవరి వద్ద రియల్ ఎస్టేట్ భూములు లాక్కున్నారు, ఏయే భూములు 30 శాతం నుంచి 40 శాతం రాయించుకున్నారో అన్నీ బయటకు వస్తాయన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని బుద్ధ భవన్ బీ–బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది. హైడ్రాకు విస్తృత అధికారాలను కల్పిస్తూ ఇప్పటికే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.హైదరాబాద్ పరిధిలోని చెరువులు, ఇతర ఆస్తులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే, హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు వచ్చాయి. దీంతో జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించారు. చెరువులు, ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ జీహెచ్ఎంసీ చట్టంలో 374 బీ సెక్షన్‌ను చేర్చారు.

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ అని స్పష్టం చేశారు. ఈవీఎంలు అత్యంత భద్రతతో కూడినవని, ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని పేర్కొన్నారు. ర్యాండమ్ గా వీవీ ప్యాట్ లలోని స్లిప్పులను లెక్కిస్తున్నామని,ఀ వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఇప్పటివరకు ఎక్కడా తేడా రాలేదని తెలిపారు. పోలింగ్ శాతం పెరుగుదలపైనా తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఎంతో పోలింగ్ శాతం నమోదైందో ఒకసారి ప్రకటిస్తున్నామని రాజీవ్ కుమార్ తెలిపారు. పోలింగ్ సమయం ముగిశాక... అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారు ఓటేస్తున్నారని, కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు కూడా పోలింగ్ జరుగుతోం దని వెల్లడించారు. అందువల్ల పోలింగ్ శాతంపై చివరి లెక్కలు ఆలస్యంగా వస్తున్నాయని వివరించారు. గత కొన్నేళ్లుగా ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయ పార్టీలు ఈవీఎంలను నిందిస్తుండడం తెలిసిందే. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందంటూ పలు పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం పైవిధంగా స్పందించింది.

## తెలంగాణ హైకోర్టు సీజే బదిలీకి సుప్రీంకోర్టు కొలిజీయం సిఫారసు

సుప్రీంకోర్టు కొలీజియం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేను బాంబే హైకోర్టుకు బదిలీ చేయాలని నేడు సిఫార్సు చేసింది. 1964 ఏప్రిల్ 13న జన్మించిన జస్టిస్ అరాధే, 2009 డిసెంబరులో మధ్యప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2011 ఫిబ్రవరిలో శాశ్వత న్యాయమూ ర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2023 జూలై 23న ఆయన తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.అదే విధంగా, బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫార్సు చేసింది. 1965 జూన్ 16న జన్మించిన జస్టిస్ ఉపాధ్యాయ, 2011 నవంబరులో అలహాబాద్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013 ఆగస్టులో శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2023 జూలై 29న బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.

## ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మేడారం మినీ జాతర

- మొదటి పేజి తరువాయి

అధికారులతో మంగళవారం (డిసెంబర్ 7) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు, మేడారం పూజారులు హాజరయ్యారు. మేడారం మినీ జాతర తేదీ, ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఫిబ్రవరి 12 నుంచి 15వ వరకు మేడారం మినీ జాతర నిర్వహించాలని డిసైడ్ అయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరగా ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. సమ్మక్క –సారక్కలను భక్తుల కష్టాలను కడతేర్చే వనదేవతలుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే ఆపద్బాంధవులుగా గుర్తించి వనదేవతలుగా పూజిస్తున్నారు. కోయ గిరిజనుల ఉనికి కోసం పోరాడి వీర మరణం పొందిన సమ్మక్క, –సారలమ్మ జాతర ఓరుగల్లును పాలించిన ప్రతాపరుద్రుడు కాలం నుంచి కొనసాగుతున్నట్లు స్థలపురాణాలు చెప్తున్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర. 1996లోనే ఈ జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించారు. భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే జాతర ఇదే.

## కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే చేస్కోనియ్యండి..

- మొదటి పేజి తరువాయి

హైకోర్టు ఆదేశాలతో ఏసీబీ, ఈడీ విచారణకు సహకరిస్తామని.. పారిపో యేది లేదని వెల్లడించారు హరీశ్ రావు. కక్షపూరితంగా.. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్ పై కేసు పెట్టారంటూ విమర్శించారాయన. కేటీఆర్ ను అరెస్ట్ చేస్తామంటే చేసుకోమనివ్వండి.. భయపడేది లేదన్నారు హరీశ్ రావు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో అవినీతే జరగలేదని.. నయా పైసా కూడా ప్రభుత్వం నుంచి గ్రీన్ కో సంస్థకు వెళ్లలేదని.. అవినీతి లేనప్పుడు విచారణకు ఎందుకు భయపడతాం అన్నారు హరీశ్. విచారణ ఎదుర్కోవటానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు హరీశ్ రావు.రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని కేసులు పెట్టొచ్చని.. ఒత్తిళ్లు రావొచ్చని.. అయినా వెనక్కి తగ్గేది లేదన్న హరీశ్ రావు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందు వల్లే.. ఆరు గ్యారంటీపై నిలదీస్తున్నందు వల్లే అక్రమ కేసులు పెడుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు హరీశ్ రావు.ఫార్ములా ఈ రేసు కేసు అనేది ఓ తుఫేల్ కేసు అని.. ఇది కోర్టుల్లో నిలబడదు అంటూ జోస్యం చెప్పారు హరీశ్ రావు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే ఫార్ములా ఈ కారు రేసు పెట్టాం అని.. ఇదేమీ సొంతానికి పెట్టింది కాదంటూ వివరించారు హరీశ్ రావు. జనవరి 9వ తేదీన ఏసీబీ విచారణ ఉందని.. ఆ రోజు విచారణకు కేటీఆర్ హాజరవుతున్నట్లు వెల్లడించారు హరీశ్ రావు.కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే చేస్కోనివ్వండి.. కోర్టులోనే తేల్చుకుంటాం అన్నారు హరీశ్ రావు.

## టిబెట్‌లో మృత్యుఘోష

- మొదటి పేజి తరువాయి

భూకంపం కారణంగా పలు భవనాలు నేలమట్టమయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు చైనా అధికార వార్తా సంస్థ జిన్హువా వెల్లడించింది. అమెరికా వాతావరణ సేవల విభాగం భూకంప తీవ్రతను 7.1గా పేర్కొంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో చైనా భూకంప నిర్వహణ విభాగం సహాయక చర్యలను ప్రారంభించింది. షీజాంగ్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో 1500 వందలకు పైగా స్థానిక సిబ్బంది రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈశాన్య నేపాల్‌లోని ఖుంబు హిమాలయ పరిధిలోని లబుసేకు ఈశాన్యానికి గల డింగ్రి కౌంటీకి చెందిన త్సోగో టౌన్‌షిప్ ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించారు. భూ ఉపరితలం నుంచి 10 కి.మీ.లోతున ఇది ఏర్పడింది. భూకంపం నేపథ్యంలో హిమాలయ పర్వతాల్లోని ఎవరెస్ట్‌పైకి పర్యాటకులకు చైనా అనుమతులను నిలిపేసింది.

భారత్‌లోనూ ప్రకంపనలు..: భూకంప ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపైనా కనిపించింది. ఢిల్లీ–ఎన్‌సీఆర్, పశ్చిమ బెంగాల్, బిహార్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు సమాచారం. చైనా, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. టిబెట్‌లో భారీగా ప్రజలు మరణించడం, ఆస్తులు నష్టపోవడంపై భారత్ విచారం వ్యక్తం చేసింది.

## సింగరేణి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల తో క్యాలెండర్ను రూపొందించినట్లు సీ ఎం డీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరి కీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎస్డి. ఎం. సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మిద్దె తోటను పరిశీలించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,రాజరాజేశ్వరి దేవాలయం వీధిలో నివాసముంటున్న మొక్కల ప్రేమిఖులు దివ్య మాధవ రావు దంపతులు వివిధ రకాల పండ్ల మొక్కలు, కురగాయ మొక్కలు, పూల మొక్కలు వారి డాబా పై పెంపకం చేపట్టారు. ఎన్నో అరుదైన రకాలు ఎర్ర చింత, ఫిగ్ , ఫ్యాషన్ ఫ్రూట్, రెడ్ జామూన్ , తైవాన్ గోవా, సీడ్ లెస్ నిమ్మ , బే లీఫ్,కేరం బోలా, మలేషియన్ డ్రాగన్ మొదలగు రకాలు ఆన్లైన్ ద్వారా తెప్పించి సాగు చేస్తున్నారు. మిద్దె తోటల పెంపకం లో ఎన్నో మెలుకువలు తెలుసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. వారే స్వయం గా కంపోస్టును తయారు చేసి మొక్కలకు వాడటం హర్షించ దగ్గ విషయం. హైదరబాద్ నుండి ఉద్యానశాఖ ఉన్నతాధికారులు కమిషనర్ జేడీలు , ఏడీలు చూసి ప్రశంసించారు. అదే విధంగా నన్ను కూడా ఆహ్వానించి మిద్దె తోట ల పెంపకం, డ్రిప్ మొదలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నాకు ఒక ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించారు. ఈ సందర్భగా డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కూరలు, పండ్లు , కూరగాయలు మనమే పెంచుకొని వాడటం వలన ఎన్నో రకాల వ్యాధుల బారిన పడకుండా ఉపశమనం లభిస్తుంది అని తెలిపారు.

## జిసిసి హమాలీల వినూత , నిరసన .




సీకే న్యూస్ దమ్మపేట ప్రతినిధి (జీ వెంకటేశ్వర్లు ) జనవరి 7
కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్లు పెంపు మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఒకటో తేదీ నుండి సమ్మె చేస్తున్న హమాలీలు మంగళవారం వినోత నిరసన తెలిపారు. 2023 సంవత్సరం లో కార్మికులతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం సంవత్సరం దాటిన జీవో విడుదల చేయకుండా గుడ్డిగా వ్యవహరిస్తుందనేది తెలియజేయడం కోసం కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు .మూడు నెలల క్రితం ఒప్పందం జరిగిన సివిల్ సప్లై అధికారులు ఒప్పందం అమలుకు జీవో విడుదల చేయడం లేదని దమ్మపేట జిసిసి హమాలీల సంఘం అధ్యక్షుడు భోగి సత్యం విమర్శించారు .ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహారావు, ప్రసాదు ,రాజు ,వీర్రాజు, చెన్నారావు, మణికంత, పోలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాల భాగంగా డ్రాయింగ్ పోటీలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 07 : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు, జయతోత్సవంలో భాగంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలకు దూర ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పూర్వం ఏ .వి .ఎన్ . కాలేజీలో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేసిన సి హెచ్ . మోహన రావు, ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి కళాకారులుగా రూపొందించారు. మాస్టర్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను గెలుచుకున్నారు. ప్రస్తుతం మోహన్ రావు గోపాలపట్నం స్కూల్లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తున్నారు. వివేకానంద సంస్థ ద్వారా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలకు మోహన రావు విచ్చేసి, ప్రథమ బహుమతి జె . లక్ష్మి, జిల్లా పరిషత్ స్కూల్, ద్వితీయ బహుమతి%వా%. మౌనిక, క్వీన్ మేరీ స్కూల్, తృతీయ బహుమతి ఎస్ . శైలేంద్ర, చిన్న గదిలి శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ సభ్యులు మోహన రావు ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన, మోహన్ రావు కి ప్రభుత్వం వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా , పురస్కారాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు పి . నల్ల రాజు,వి . దానయ్య, మరియు మహిళా సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థ ఆశ్రమ వాసి భారతమ్మకు సంతాప సభ కార్యక్రమం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 07 : శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆశ్రమ వాసి అమలాపురపు. భారతమ్మ అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్తులైంది. ఆమె సంతాప సభ కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి .ఎం .ఏ . జహీర్ అహ్మద్ , యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవాత్సవ్ భారతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. భారతమ్మ కు ప్రతినెలా వచ్చే పెన్షన్ డబ్బులతో సంస్థ వారు, చెవి దిద్దులు, ఉంగరం బంగారు వస్తువులను కొన్నారు. చెవి దుద్దులను ఆమె కుమార్తె విమల కి డాక్టర్ , శ్రీవాత్సవ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివేకానంద సంస్థ అనాధాశ్రమ%శీ% ప్రారంభానికి భారతమ్మ మూల కారణమని, ఆమె అందరితో కలివిడిగా మాట్లాడుతూ అందరూ కావాలి అని అనుకునేది అన్నారు. అనంతరం సంస్థ వారు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం, సేవా కార్యక్రమాల్లో లో పాల్గొన్నారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుల అప్పారావు, వివేకానంద సంస్థ సభ్యులు సత్తిబాబు, బానోజీ రావు, అప్పలకొండ, పైడిరాజు, సంస్థ మహిళా సభ్యులు మరియు భారతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిసిసి హమాలీల సమస్యలను పరిష్కరించాలి...!




- సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న హమాలీల సమ్మె....!

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,జిసిసి హమాలీల 6వ రోజు సమ్మెను సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి , కొలగాని రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం సివిల్ సప్లై హమాలీల రేట్ల ఒప్పందం జరిగినప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం వలన అని వార్య పరిస్థితిలో హమాలీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు రోజు ల నుండి సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు రావలసిన వేరియర్సు కొత్త జీవో ప్రకారం వేతనాలను చెల్లించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన కార్మికుల కష్టాలు తీరటం లేదన్నారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, అజయ్ కుమార్, మురలీకృష్ణ, హమాలి నాయకులు ప్రసాద్ ,శేషు, లోకేష్, ముత్తయ్య ,అనేక మంది కార్మికులు పాల్గొన్నారు

# కోడి పందాల రాయుళ్లకు కౌన్సిలింగ్



సి.కె న్యూస్ దమ్మపేట ప్రతినిధి (జి వెంకటేశ్వర్లు) జనవరి 07:దమ్ము పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడి పందేల రాయుళ్లను , కోడి కత్తులను కట్టే వారిని పేకాటరాయుళ్లను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు .సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందాలు నిర్వహించరాదని ఎటువంటి జూదాలు ఆడకూడదని హెచ్చరించారు . స్టేషన్ కు పిలిపించిన 80 మంది పేకాట రాయుళ్లు జూదగాళ్లను మండల ఎద్యుకేటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరపరిచి బైండోవర్ చేశారు . ప్రజలకు పేకాట కోడి పందాల గురించి సమాచారం తెలిస్తే డైల్ 100 గాని తన అధికారిక సెల్ ఫోన్ కి గాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరా గోరు .

ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వీరిని ఏఉద్దేశించి మాట్లాడుతూ కోడి పందాలు పేకాట లు ఆడటం చట్టరీత్యా నేరమని జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు .

# వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ




సీకే న్యూస్ ప్రతినిధి (జి వెంకటేశ్వర్లు) దమ్మపేట 07:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలలో భాగముగా వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది అయినా ఇంతవరకు వ్యవసాయ కూలీలకు జీవన భృతి చెల్లించడం లేదని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమరలపూడి రాము విమర్శించారు . ఆయన మంగళవారం దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ప్రసంగించారు . ఈ కారణంగా రాష్ట్రంలో 60 లక్షల కూలీలు అన్యాయం జరుగుతుందని అన్నారు . రైతు భరోసా 15 వేల రూపాయలు కాకుండా అన్యాయం అన్నారు . కవులు రైతులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని అన్నారు . పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిగా చేపట్టలేదని విమర్శించారు . మరో 15 లక్షల మంది రైతులు రుణమాఫీ జరగాలసి ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఓకే అప్పారావు , కాకా రమేష్ , తాటి సత్యం , పండూరి వీరబాబు , తదితరులు పాల్గొన్నారు .

## 7వ వార్షికోత్సవం సందర్భంగా 50 కేజీల బియ్యం వితరణ

- సమాచారం గ్రూప్ సేవలు అభినందనీయం.
- భద్రాచలం పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)జనవరి 07,సమాచారం వాట్సప్ సోషల్ మీడియా గ్రూపు 7వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్న కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద మంగళవారం కుమారి అనే నిరుపేద మహిళకు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ... పట్టణంలోని అనేక విషయాలను గ్రూపు ద్వారా అధికారులతో పాటు ప్రజలకు నిమిషాల్లో చేరవేస్తుంది అన్నారు. అదే విధంగా గోదావరి వరదలు సమయంలో గ్రూపు కీలక పాత్ర పోషించడం హర్షినియమన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా సమాజ సేవ చేస్తూముందుకు వెళ్ళడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో సమాచారం న్యూస్ తో పాటు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరల రవి కుమార్, పావురాల హరీష్, కొప్పనాతి శాంతారావు, గోపి మీసాల, గ్రూప్ అడ్మిన్ విజ్జిగిరి రాజా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ లో స్వర్గీయ పంపాన సత్యవతి వర్ధంతి జ్ఞాపకార్థం అన్న సమర్పణ



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 07 : విశాఖపట్నం,పెదవాల్తేరు,పంపాన వంశస్తులు స్వర్గీయ పంపాన సత్యవతి,వర్ధంతి,జ్ఞాపకార్ధం,విశాఖపట్నం రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు,అనాధలకు అన్నసమర్పణ,అందజేయడంమైనది.ఈ కార్యక్రమం లో వారి కుమారుడు, పంపాన రాంబాబు, నిర్మల దంపతులు, కుమార్తెలు,మణి,జగదాంబ,కాంతమ్మ,మనవడు ఆనంద్, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

## హెూలిగొండ ఎస్ఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెహికిల్స్ తనిఖీలు.

హెల్మెట్ తప్పనిసరి ధరించాలి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తాలో,

వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగంధర్ ఆధ్వర్యంలో, అన్ని రకాల వెహికల్స్ లను తనిఖీ చేసినారు, బైక్ నడిపే వ్యక్తి కంపల్సరీ హెల్మెట్ ధరించాలని బండికి సంబంధించిన బండి కాగితాలు లైసెన్సు బండి నడిపే వ్యక్తి వెంట ఉంచుకోవాలని, లేనిచో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని, ఎవరైనా బైక్ నడిపేవారు రాష్ గా డ్రైవింగ్ చేయవద్దని హెూవర్ టెక్, చేయవద్దని ,ట్రాఫిక్ నియమాలు పాటించాలని, నిబంధనలు పాటించకుంటే కఠిన నిర్ణయాలతో చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించినారు,

# జనసేన పార్టీ వీరమహిళతో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి మనోహర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య నేతలు

- సమావేశానికి నగర నలుమూలల నుంచి 1000మందికి పైగా హాజరు
- ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలని పిలుపు
- వీర మహిళలకు ప్రతి ఒక్కరికీ గుర్తింపు వుండే విధంగా చర్యలు
- కూటమి అధికారంలోకి రావడానికి అనేక కార్యక్రమాలలో పాల్గొన్న వీర మహిళలు కు ధన్యవాదాలు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 07 :** దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళలు తో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి , నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. విశాఖ నగరం నలుమూలల నుంచి 1000మంది పార్టీ మహిళలు పాల్గొన్నారు. ప్రధాని మోడీ విశాఖ పర్యటన విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేసిన మహిళలను ఈ సందర్భంగా వీర మహిళలు ను అభినందించారు. రానున్న రోజుల్లో వీర మహిళలందరికి, ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉండే విధంగా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. నియోజకవర్గాల వారిగా కమిటీల్లో ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చి విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గ ఇన్చార్జి లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో అర్డినేటర్లు, జీవీఎంసీ మహిళా కార్పొరేటర్లు, మహిళావార్డ్ అధ్యక్షులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు లను విడుదల చేయాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,**గూగులోత్ బద్రు నాయక్ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పాల్వంచ మండలం పాండురంగాపురం లో సమావేశం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందించక పోవడంలో నాలుగు సంవత్సరాలు విద్యార్థులు త్రివ ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్సులు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికెట్ కోసం వెళితే ఫీజులు మొత్తం చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని కాలేజ్ యజమాన్యాలు ఖరాఖండీ గా చెబుతున్నాయి విద్యార్థుల దృష్టిలో పెట్టుకుని పూర్తి ఫీజులు చెల్లించి ఆదుకోవాలని అన్నారు కాలేజ్ యజమాన్యాలు కూడా పూర్తి ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు అనుమతిస్తామని హాల్ టికెట్స్ ఆపడం సరికాదని అన్నారు.

## రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారం.

**యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఈతాప రాములు కురుమ.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు కురుమ,
వలిగొండ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.
రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.
గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు.
ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని,ఈతాప రాములు అన్నారు.
రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు.
బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని,ఈతాప రాములు కురుమ అన్నారు.రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తుందని . జిల్లా నాయకులు ఈతప రాములు కురుమ తెలిపారు.

# కొత్త మల్లేపల్లి గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,**సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండలం రామానుజవరం గ్రామ పంచాయితీ పరిధిలోని సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస గ్రామమైన కొత్త మల్లేపల్లి నందు మంగళవారం సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల ప్రాజెక్ట్ ప్రభావిత మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో కొత్త మల్లేపల్లి నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు కలిపి మొత్తం 82 మందిని సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యురాలు మణి గ్రామస్తుల ను పరీక్షించి ఈ వైద్య శిభీరం లో సాధారణ వ్యాధుల కు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి. షుగర్ వ్యాధిగ్రస్తుల ను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందని అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఆర్. అనంత లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది రాము. రవి, కొత్త మల్లేపల్లి ఆశ వర్కర్ అన్నపూర్ణ, సేవ సమితి కో ఆర్డినేటర్ మరేశ్వర రావు, ఎండి యాసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు .....

- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి
- మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, ధర హెచ్చు, తగ్గుదల, మిర్చి యార్డులో సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -7:** మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హెూం గార్డ్స్ కేటాయింపు,
మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు.
మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు.
మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.
ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.
మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి,
సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.

**కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, రేసు బుచ్చిరెడ్డి .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7 :**తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కంచనపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసుగుచ్చిరెడ్డి , వలిగొండ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని, కాంచనపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి అన్నారు.



రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని, కాంచనపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి,అన్నారు.
.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపురం గ్రామంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పొన్నగాని రవీందర్,కానుగంటి మహేష్,బడికే కార్తీక్ గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటుకు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి గారు క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.ఈ కార్యక్రమంలోమారుపాక అంజయ్య బత్తుల నరసింహ నెమ్మని గోపాల్ బద్దం మహేష్ రెడ్డి, ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ రోడ్డు మరియు సెంటర్ లైటింగ్ కలను నేరవేర్చుతున్న ఐలన్న గారికీ హృదయ పూర్వక ధన్యవాదాలు.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకూ వెళ్ళే రోడ్డు వాహనాల రద్దీ పెరిగి గత పది సంవత్సరాలుగా వాహన దారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాసన సభ్యులుగా గెలుపొందిన సమయంలో ఐలన్న గారికీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు మరియు అప్పటి సర్పంచ్ గా ఉన్న నేను వారి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందిస్తూ 1 కోటి 75 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది ఇట్టి పనులను ఈ నెల 9వ తేది గురువారం రోజున ప్రియతమ నేత,ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలన్న గారు ప్రారంభించడం జరుగుతుంది... గ్రామ ప్రజల చిరకాల కల డబుల్ రోడ్డు మరియు సెంటర్ లైటింగ్ కలను నెరవేర్చుతున్న పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క గారికీ,మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలన్న గారికీ నా
తరుపున గ్రామ ప్రజల తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

# పెద్దాస్పత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు రూ.8లక్షలు మంజూరు

- ఖమ్మం ఎంపీ మానవత్వం..
- పేదల..పెద్దాస్పత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు రూ.8లక్షలు మంజూరు చేసిన రామసహాయం రఘురాం రెడ్డి
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్




**సికె న్యూస్ ప్రతినిది ,ఖమ్మం:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీలో శీతల శవ పేటికలు (ఫ్రీజర్ల) ఏర్పాటుకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గారు రూ.8 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.
ఆ వివరాలు..
గతేడాది అక్టోబర్ 22వ తేదీన ఖమ్మం ఎంపీ గారు పెద్దాస్పత్రిని సందర్శించిన సందర్భంలో ఫ్రీజర్ల కొరత ఉందని సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఆయన స్పందించి.. ఫ్రీజర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ క్రమంలో ఆరు ఫ్రీజర్ల కొనుగోలుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.8 లక్షలను కేటాయించారు. సత్వరమే సమకూర్చాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం.



**సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం: జనవరి 7:**మండలంలో 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. మంగళవారం అమరారం గ్రామపంచాయతీలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారులు బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మండల అభివృద్ధి కి నిధులు మంజూరు

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**జనవరి 07 (సి కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండలనికి కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కొండా సురేఖ సహకారంతో దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ కృషి తో మండలానికి రెండు కోట్లు రూపాయలు మంజూరు అయ్యాయని నేడు మీడియా సమావేశంలో వెల్లడించారు, ఇబ్రహీంపూర్ 20లక్షలు,కిష్టపూర్ 20లక్షలు, జేత్రం తాండ 25లక్షలు, సోమ్లా తండా 13లక్షలు, గొల్లపల్లి 7లక్షలు, మక్కా రాజ్ పేట్ 15లక్షలు, రెడ్డి పల్లి 10లక్షలు,కొండా పూర్ 15లక్షలు, పోలంపల్లి 5లక్షలు, వెల్లడించారు, ఈ కార్యక్రమం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ముజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, సతీష్ కుమార్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సినియర్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమం ఫెడరేషన్ లక్ష్యం

జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 07** : జర్నలిస్టుల సంక్షేమం ఫెడరేషన్ లక్ష్యం అని జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చెప్పారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో వున్న సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏ పి డబ్ల్యు జె ఆఫ్ ) ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ (ఏ పి బి జె ఏ ) నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలు ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ అన్ని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రీడేషన్, ఇళ్ల స్థలాలు పొందే విధంగా కృషి చేస్తామన్నారు. ఐక్యత సమిష్ట కృషితోనే సమస్యల పరిష్కారం సాధ్యం అన్నారు. నర్సీపట్నం టౌన్ సిఐ జి.గోవింద రావు మాట్లాడుతూ తనకు జర్నలిస్టులతో సత్ససంబంధాలు వున్నాయిని చెప్పారు. ఎప్పుడు సోదర భావంతో ఉంటామని, సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలకు మీడియా అడ్డుకట్ట వేయాలని ప్రజలను చైతన్యం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.

సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్షులు పి. నారాయణ మాట్లాడుతూ ఫెడరేషన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందన్నారు. యూనియన్ సభ్యత్వం తీసుకున్నపుడే ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. అనకాపల్లి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెలలో అనకాపల్లి లో జిల్లా సమావేశం ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులంతా ఐక్యంగా ఉన్నప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రధాన కార్యదర్శి బి. ఈశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పాటు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ నాయుకులకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం సంక్రాంతి పర్వదినం సందర్బంగా జర్నలిస్టులకు నూతన వస్త్రాలు, స్వీట్స్ పంపిణి చేశారు. సమావేశంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, ఏపీబిజెఏ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్ , నేషనల్ కౌన్సిల్ మెంబెర్ ఎస్వి ప్రసాద్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. ప్రసాద్, కార్యదర్శి, ఎం. రాజు, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్లో పరిజ్ఞానం పెంపొందించుకోవాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07 :** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్లో పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకోవడానికి కంప్యూటర్ లు సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

మంగళవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే కంప్యూటర్ల టెండర్ ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లు సరఫరా చేయడానికి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబబాద్, అదిలాబాద్ 11 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కంప్యూటర్ లు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన కంప్యూటర్ క్యాటలాగ్ ప్రకారము ఏసీఆర్ కంపెనీ 75 మరియు హెచ్ పి కంపెనీకి సంబంధించిన 14 కంప్యూటర్లు మాత్రమే 20 ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నిబంధనలకు అతిక్రమించి వేరే కంపెనీల కంప్యూటర్లు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సీఎంవో రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, డి ఎం జి సి సి సమ్మయ్య, రమణ మూర్తి మరియు వివిధ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించలేక సమావేశాలు వాయిదా వేస్తున్న సంఘాలు ..




సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం జనవరి 7,**మణుగూరు: సమస్యలు పరిష్కరించలేక సమావేశాలు వాయిదా వేస్తున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు అన్నారు. మంగళవారం ఓసి -2 ఓసి-4 కే సి హెచ్ పి, జిఎం కార్యాలయంలో మాట్లాడుతూ... కార్మిక సమస్యలు పరిష్కరించలేకనే సమావేశాలు ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. నవంబర్ లో డైరెక్టర్ పా వద్ద జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల ముఖ్య కోరికలను చర్చించలేదని సిఎండీ వద్ద చర్చిస్తామని చెప్పి నెల దాటినప్పటికీ ఆ సమావేశాలు జరుపలేదని విమర్శించారు. కార్మిక సమస్యలపై ఏమాత్రం పట్టింపు ఉన్న ,వెంటనే సీఎండీతో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసి రిటైర్డ్ కాబోతున్న కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే ఆదాయ పన్ను తో నష్టపోతున్న కార్మికులకు భరోసా కల్పించేలా అలవెన్స్లపై ఐటీ మాఫీ చేయాలని మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు మారుపేర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంస్థకు రావాల్సిన బకాయిల చెల్లింపుకై యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వంతో వసూలు చేయించేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గా దీర్ఘకాలిక సమస్యల గురించి రెవెన్యూ మంత్రి కి ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సంస్థ సిఎండి కి వినతి పత్రాలు ఇచ్చి సంస్థకు ఎలాంటి నష్టం ఆర్థిక భారం పడకుండా సొంతింటి పథకం అమలు చేయవచ్చునో తెలియజేయడం జరిగిందన్నారు. ఇంత పెద్ద సంస్థ గురించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించకపోవడం సరైనది కాదన్నారు. యాజమాన్యం గెలిచిన సంఘంకు కార్మికుడు బ్యాంకులో రికవరీ చేసుకోమని ఇచ్చిన ఆర్థరైజేషన్ స్లిప్ లను సరిగ్గా చూసుకోకుండా జీతం చిట్టిలో రికవరీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. దీనిపై ప్రశ్నిస్తే ఎదుగుదల ఓరువలేక విమర్శిస్తున్నారు అంటూ ఎదురుదారి చేయడం ఏ విధంగా సభబో చెప్పాలని, గతంలో ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఏరియాలలో ఇదేవిధంగా బ్యాంకు ద్వారా రికవరీ చేసుకున్నారా అని ప్రశ్నించారు. యూనియన్ బలోపేతం కావడం ఎవరికి అభ్యంతరం ఉండదని ఇలా తప్పుడు పద్ధతిలో రికవరీ చేసుకోవడమే సరైనది కాదన్నారు. డైరెక్టర్ పా వద్ద జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో అవగాహనకు వచ్చిన విషయాలపై ఇప్పటివరకు ఒక సర్క్యులర్ జారీ చేయకపోవడం వెనుక గెలిచిన సంఘం అసమర్ధత ఉన్నదని ఇప్పటికైనా సీఎండీ స్ట్రక్చర్ మీటింగ్ పై ఒత్తిడి తెచ్చి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు టీవీ ఎం వి ప్రసాద్ వల్లూరు వెంకటరత్నం మాచారపు లక్ష్మణరావు నందం ఈశ్వరరావు రామ్మూర్తి విల్సన్ రాజు లక్ష్మణరావు సాయి కృష్ణ విజయ్ కుమార్ సుమన్ కొడిశాల రాములు రాజు కిరణ్ కుమార్ ముజఫర్ తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీసు మరియు రెవెన్యూ దేవస్థానం వివిధ శాఖల అధికారుల సమన్వయం తో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

మంగళవారం భద్రాచలం లోని ముక్కోటి ఏర్పాట్లకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం, గోదావరి ఘాట్, గోదావరి ఘాట్ పక్కన ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, విడిది గృహాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం చరిత్రను ఖండంతరాల కు వ్యాపింప చేయడాని కి ఈనెల 9, 10 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాని కి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. స్వామి వారి విశిష్టత చరిత్ర భక్తులకు చాలా మందికి తెలవదని, స్వర్గ ద్వారాలు తెరుచుకొని వైకుంఠ ద్వారం ద్వారా మనకు దర్శనం ఇస్తున్నాడని, అందుకు భక్తులు ఎంతో పుణ్యం చేసుకుంటే గాని ఇటువంటి దర్శనం దొరకదని ఆయన అన్నారు. భక్తులు స్వామిని తనివి తీర దర్శనం చేసుకోవడానికి భక్తులకు మరియు వీ వీ ఐ పీ లకు, వీ ఐ పీ లకు వేరు వేరుగా సెక్టార్లు ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని శాఖల అధికారులు వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారని అన్నారు. ఈ సంవత్సరం భక్తులకు కనువిందు చేయడానికి ఈ జిల్లా యొక్క చరిత్ర తెలియజేయడానికి ఏరు (రివర్) ఫెస్టివల్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని, ఈ ఫెస్టివల్ లో గిరిజన ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాకృతులు మరియు వంటకాలు, సాంప్రదాయాలకు సంబంధించిన పాతకాలపు ఆభరణాలు, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన కళలకు సంబంధించిన కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, 8 9 10 తేదీలలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర పాఠశాలకు సంబంధించిన విద్యార్థులచే ప్రత్యేక కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే పర్యాటక దర్శనీయ స్థలాలు గుర్తించి పర్యాటకులు విడిది చేయడాని కి కరకట్ట పక్కన విడిది గృహాలు ఏర్పాటు చేశామని, పర్యాటకులు ఇక్కడ బస చేసి మరుసటి రోజు బొజ్జి గుప్ప, కిన్నెరసాని, బెండలపాడు, ఐటీడీఏ లోని గిరిజనులకు సంబంధించిన మ్యూజియం సందర్శించి వెళ్లడానికి ప్రత్యేక ప్యాకేజీ కింద అందరికీ సరసమైన ధరలు 6000 రూపాయలు నిర్ణయించి ఈ యొక్క గ్రామాలు పర్యాటకులు సందర్శించే విధంగా వెసులుబాటు కల్పించామని అన్నారు. విడదీ కేంద్రం లో బస చేసే వారికి గిరిజన వంటకాలు మహిళా సమైక్యల ద్వారా ఏర్పాట్లు చేశామని, భక్తులు తప్పకుండా ఈ యొక్క ప్రదేశాలను సందర్శించి గిరిజన కల్చర్ కు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకొని తిరిగి మీ గ్రామాలకు వెళ్లాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, ఏఈ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, జేడీఎం హరికృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలలో బహుమతులు ప్రధానం చేసిన ఎస్సై విజయలక్ష్మి, జిల్లా పవర్ లిఫ్టింగ్ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,**భద్రాచలంలోని స్థానిక ఏ ఎస్ ఆర్ కాలనీలో, జిమ్ కోచ్ రవి అండ్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి ని ముఖ్య అతిధిగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను అతిథులుగా ఆహ్వానించారు. ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పాల్గొనగా వీరిలో మొదటి, రెండవ, మూడవ ప్రైజులను న్యాయ నిర్నేతలు డిక్లేర్ చేసి వారికి వచ్చిన అతిధుల చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మిగిలిన వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది మన తెలుగు రాష్ట్రాల కు ముఖ్యమైన పండుగని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో ఈ పండగ వాతావరణం ఎక్కువగా కనిపిస్తుందని, సంక్రాంతి అనగానే ముందు గుర్తు వచ్చేది , అందమైన రంగవల్లికలు, గాలిపటాలు ఎగరవేయడం, అంతేకాకుండా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కోలాహలం, సాంప్రదాయమైన వస్త్రాలతో, ఆనందకరమైన నృత్యాల తో పల్లె సీమలన్నీ సంతోషంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, గుగులోతు శోభన్ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) మరియు పూర్ణ, కృష్ణ, జిమ్ కోచ్ రవి అండ్ టీం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూమాత మాడ్యూల్ అమలు కు ముందే మాడ్యూల్లో సమస్యలు పరిష్కరించాలి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలకు ముందు మాడ్యూల్లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు మరియు తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమాత మాడ్యూల్ అమలు లో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తాసిల్దారులు లిఖిత పూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు మరియు సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ చట్టం మరియు కొత్త చట్టం పై తాసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు,మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్ మరియు రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లు ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్ పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

# సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**శ్రీరంగాపురం మండలం జనవరి/ 7 (సి కె న్యూస్ )**
వనపర్తి ప్రజాభవన్ లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులు చెక్కులు పంపిణీ.బి

ఈరోజు అనగా తేది 07-01-2025 వనపర్తి ప్రజాభవన్ లో..

నియోజకవర్గ పరిధిలోని అన్ని పట్టణ మరియు మండలాల పరిధిలోని పలు వార్డు మరియు గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, %జవీ=ఖీ% చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో భాగంగా..

శ్రీరంగాపురం మండలబిపరిధిలోని వివిధ గ్రామాల సంబందించిన లబ్ధిదారులకుమండల నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘా రెడ్డి గారిలిచేతుల మీదుగా లబ్ధిదారులు మొత్తం అమౌంట్ ?593000/- విలువైన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# డాలర్ డ్రీమ్స్ కు కష్టాలు...

అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది.ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది.ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు.ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్ అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు.వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు.విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు.ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ స్రవంతిని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.

# నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..
# తెలిస్తే వదిలిపెట్టరు!

## మధుమేహులకు మేలు చేసే పండు ఇది

## ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

## జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది

వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి.



బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

# గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

**ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్**

**930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్**

**అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి**



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది.

హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు. ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

# ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

**ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి**

**భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు**

**కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు**

**నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి**



నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

ఈ లుక్‌లో కృతి శెట్టి ఫ్యాషన్ ఐకాన్



# సమంత టాలీవుడ్ కి ఇప్పట్లో కష్టమే!



సమంత టాలీవుడ్ లో సినిమాలు చేయాలని దర్శకుడు త్రివిక్రమ్ రిక్వెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కొంత కాలంగా సమంత ముంబైలోనే ఎక్కువగా ఉండిపోవడంతో ముంబైనే కాదు అప్పుడప్పుడు హైదరాబాద్ కూడా వచ్చి తెలుగు సినిమాలు చేయాలని పబ్లిక్ గానే త్రివిక్రమ్ కోరాడు. అంత వరకూ ఏ దర్శకుడు ఆమెని తెలుగు సినిమాలు చేయమని అడగలేదు. తొలిసారి గురూజీని అడిగే సరికి సర్ ప్రైజ్ గా అనిపించింది. అయితే అప్పటికే సమంతతో గురూజీ కొన్ని సినిమాలు చేసారు.ఆమెను ఎంతో గొప్ప నటిగానూ త్రివిక్రమ్ గుర్తిస్తారు. మరి గురూజీ మాట ప్రకారం సమంత మళ్లీ తెలుగు సినిమాలు చేస్తుందా అంటే అది ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపించలేదు. సమంత నటించిన %-%శాకుతలం%-, -%ఖుషీ%-% గత ఏడాది రిలీజ్ అయ్యాయి. రెండు పెద్దగా ఫలితాలు సాధించలేదు. ఆ తర్వాత అమ్మడు అమెరికా వెళ్లిపోయింది. ఏడాది పాటు అమెరికాలోనే ఉంది. ఆ తర్వాత నేరుగా అమెరికా నుంచి ముంబైకి వచ్చింది. అప్పటి నుంచి ముంబైలోనే ఉంటుంది.అప్పటికే కొన్ని హిందీ వెబ్ సిరీస్ లు...సినిమాలకు సైన్ చేసింది. ప్రస్తుతం వాటి పనుల్లోనే బిజీగా ఉంది. అప్పటి నుంచి అమ్మడు మళ్లీ హైదరాబాద్ వచ్చింది లేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం అప్పుడప్పుడు వైవిధ్య మైన పోస్టులు పెడుతూ కాస్త వివాదాస్పదంగానూ మారుతుంది. ఆ కారణంగా కొంత నెగిటివిటీని ఎదుర్కుంటుంది. ఆమె పెట్టే పోస్టులు టాలీవుడ్ లో ఓ ఇద్దర్ని ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నాయనే ఆరోపణ వినిపిస్తుంది.

మరి ఇలాంటి సమయంలో సమంత మళ్లి తెలుగు సినిమాల వైపు చూస్తుందా అంటే నో ఛాన్స్ అనే మాట వినిపిస్తుంది. తెలుగులో ఆమె ఎరా కొంత కాలంగా సాగింది. ఆమె ఇప్పుడు తెలుగు కంటే హిందీ లోనే సంచలనం అవ్వాలనే ప్లానింగ్ తో ఉందని...తెలుగులో ఎంత పెద్ద ఆఫర్ వచ్చినా చేసే అవకాశాలు లేవనే మాట వినిపిస్తుంది.

యోగితా బిహానీ కలర్ పాలెట్ మంత్రముగ్దుల ను చేస్తుంది



# శ్రీదేవి చిన్న కూతురు బికినీ దుమారం



అతిలోక సుందరి శ్రీదేవి కుమార్తెల హవా ఆ లెవల్లో ఉంది. జాన్వీ కపూర్ ఇప్పటికే కథానాయికగా చెప్పుకోదగ్గ స్థాయికి ఎదిగేసింది. ఇంకా పెద్ద స్టార్ గా ఎదగాలనుకుంటోంది. మరోవైపు శ్రీదేవి రెండో కుమర్తె ఖుషీ కపూర్ తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉంది. వరుసగా రెండు సినిమాల్లో నటిస్తోంది ఈ బ్యూటీ.అక్కా చెల్లెళ్ల గ్లామర్ ట్రీట్ గురించి బోయ్స్‌లో ఎక్కువగా చర్చ సాగుతోంది. దీనికి కారణం సోషల్ మీడియాల్లో ఈ భామలు షేర్ చేస్తున్న వరుస ఫోటోషూట్లు. బికినీలు, స్విమ్ సూట్ లు.. టాప్ లెస్ ఫోజులతో కపూర్ గాళ్స్ దుమ్ము లేపుతున్నారు. ముఖ్యంగా అక్క జాన్వీని మించి ఖుషీ కపూర్ ఇటీవల చెలరేగిపోతోంది. తాజాగా ఖుషీ తన స్నేహితులతో కలిసి బీచ్ వెకేషన్ ని ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లోకి వచ్చాయి. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఖుషీ ఆరెంజ్ కలర్ బికినీలో టూ హాలిగా కనిపిస్తోంది. మరోవైపు స్నేహితులతో చిల్ చేయడంలోను ఖుషీ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం ఈ స్నేహితుల గుంపు రచ్చకు సంబంధించిన ఫోటోలతో పాటు ఖుషి స్పెషల్ బికినీ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. సంధ్యా సమయాన ఖుషీ ఆరెంజ్ బికినీలో సముద్ర స్నానాలకు రెడీ అవుతోంది. అదే సమయంలో అందమైన నవ్వుతో కవ్విస్తోంది.ఖుషీ కపూర్ ది ఆర్చీస్ సిరీస్ తర్వాత పెద్ద తెర ఆరంగేట్రానికి రెడీ అవుతోంది. అమీర్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా, సైఫ్ ఖాన్ కుమారుడితో ఓ సినిమా చేస్తోంది. కానీ ఈ చిత్రాలు ఇంకా విడుదలకు రావాల్సి ఉంది. నందమూరి నటవారసుడు మోక్షజ్ఞ సరసనా ఖుషి నటించే వీలుందని కథనాలొచ్చాయి. కానీ దీనికి అధికారిక సమాచారం లేదు. ఖుషీ కెరీర్ ని షేపప్ చేసేందుకు బోనీకపూర్, జాన్వీ కపూర్ తమవంతు సహాయసహకారాలు అందిస్తున్నారు.